విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 4, మార్చి 2025

అత్యవసర సమయంలో రక్తదానానికి ముందుకు రండి

విశాలాంధ్ర-నార్పల :- రక్తదానం శిబిరంలో పాల్గొని అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడాలని టీడీపీ జిల్లా నాయకులు అలం నారసా నాయుడు పేర్కొన్నారు. సోమవారం అలం నారసానాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడాది పుట్టిన రోజు సందర్భంగా సేవాభావంతో పనిచేసేందుకు ఇదో మంచి వేదికన్నారు. స్ఫూర్తి కార్యక్రమం ద్వారా రక్తదానం చేసేందుకు నార్పల మండలంలోని యూనిన్ బ్యాంక్ పక్కన టీడీపీ ఆఫీసు దగ్గరకు బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలన్నారు. జిల్లాలో రక్త నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని, తలసీమియా బాధితులకు రక్తం దొరకడం కష్టంగా మారిందని , ప్రతి రోజూ 50 యూనిట్ల రక్తం అవసరం 30 యూనిట్ల వరకు మాత్రమే సరఫరా అవుతుందని యువకులు స్వచ్ఛందంగా రక్త దానం చేసి నిండు ప్రాణాలను కాపాడాలని కోరారు.

వైసీపీ వాణిజ్య విభాగ అధ్యక్షునిగా నాగలాపురం ఆనంద్

విశాలాంధ్ర, డీ.హిరేహాల్ : మండలంలోని నాగలాపురం గ్రామానికి చెందిన కురుబ అనంద డీ.హిరేహాల్ మండల వైసీపీ వాణిజ్య విభాగ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. కష్టపడి పార్టీ కోసం పగలు రాత్రి పనిచేసి ఉన్నతమైన వైసీపీ లీడర్‌గా కొనసాగుతున్నారు తనపై నమ్మకంతో అధిష్టానం ఈ పదవిని పట్టంబెట్టిందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు అనంతపురం అనంత వెంకటరామిరెడ్డికి, రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డికి మండల కన్వీనర్ రవీంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

అంతర్జాతీయ అబాకస్ పోటీల్లో ప్రణవ్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-తాడిపత్రి : అంతర్జాతీయ తొమ్మిదవ అబాకస్ పోటీలలో ప్రణవ్ అబాకస్ విద్యార్థుల ప్రతిభ చూపారని ఉపాధ్యాయురాలు వరలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని అబాకస్ ట్యుటోరియల్ లో అంతర్జాతీయ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ నాగ శివకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం పోటీ ప్రపంచంలో గణితంలో వేగం, ఖచ్చితత్వంలో పట్టు సాధించడానికి అబాకస్ ఎంతో అవసరం అన్నారు. ఈనెల 2వ తేదీన ఎక్మాస్ అబాకస్ కమిటీ ఆధ్వర్యంలో చెన్నైలోని క్రేసెంట్ ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ అబాకస్ పోటీలు నిర్వహించారు. పోటీలలో ప్రపంచ వ్యాప్తంగా 13 వేలకు పైగా, తాడిపత్రి ప్రణవ్ అబాకస్ సంస్థ నుండి 45 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వీరిలో 43 మంది విద్యార్థులు విజయం సాధించడం గమనార్హం. 43 మందిలో 13 మంది ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్స్, 8 మంది ఛాంపియన్స్, 16 మంది ప్రథమ స్థానంలో, ఆరుగురు ద్వితీయ స్థానంలో నిలిచారని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో అబాకస్ ట్యుటోరియల్ నిర్వహకుడు రవిశంకర్‌రెడ్డి, పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల తనిఖీ

విశాలాంధ్ర, శింగనమల : మండల పరిధిలోని కల్లుమడి తరిమెల రైతు సేవా కేంద్రాలను గుత్తి సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.వెంకట రాముడు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏపీ ఎఫ్ఆర్ రైతు రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌ని పరిశీలించారు. అనంతరం తరిమెల గ్రామంలోని భైరవ ఫర్టిలైజర్, నిత్యశ్రీ ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణాలను తనిఖీ చేసి, నిత్య శ్రీ ఆగ్రో ఏజెన్సీ లోని రూ.3,65,309ల విలువ చేసే బయో-స్టిములంట్ లను నిలుపుదల చేశారు. మండల వ్యవసాయ అధికారి ఎన్.అన్వేష్‌కుమార్, కల్లుమడి, తరిమెల రైతుసేవా కేంద్రాల వ్యవసాయ సిబ్బంది నవీన్, ఆది నారాయణ పాల్గొన్నారు.

క్రమశిక్షణతో భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి..

రాప్తాడు సీఐ టీవీ శ్రీహర్ష

విశాలాంధ్ర-రాప్తాడు : ఇంజినీరింగ్ విద్యార్థులు క్రమశిక్షణతో భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని రాప్తాడు సీఐ టీవీ శ్రీహర్ష సూచించారు. హంపాపురం సమీపంలోని ఎస్వీఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం మొదటి ఏడాది విద్యార్థులతో కలిసి తల్లిదండ్రుల సమావేశం నిర్వహించారు. మహిళలు, యువతులు, చిన్నారులపై దాడులు జరిగినపుడు డయల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు. చదువుతో పాటు కమ్యూనికేషన్స్, గ్రూప్ డిస్కషన్స్, అటిట్యూడ్‌ను అలవర్చుకుని వ్యక్తిగత నైపుణ్యా లను అభివృద్ధి చేసుకోవడం వల్ల ఉపాధి అవకాశాలను పెంపొందించుకోవచ్చన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు నాలుగేళ్ల ఇంజనీరింగ్‌లో స్నేహపూర్వకంగా సోదర భావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ వీ.బీ.ఆర్.శర్మ, చైర్మన్ బీ.వీ.క్రిష్టారెడ్డి, వైస్ చైర్మన్ వెన్నపూస రవీంద్రరెడ్డి, ఎండీ వెన్నపూస రమాకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ టి.విష్ణువర్ధన్, ఏఓ వి.వెంకటశివారెడ్డి, హెచ్అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ డి.మధుసూధన్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్యసాయి సేవా సంస్థల రాష్ట్ర పూర్వ అధ్యక్షులు డాక్టర్ అంజనయ్య మృతి

విశాలాంధ్ర, ఉరవకొండ : ఉమ్మడి ఆంధ్ర, రాష్ట్ర శ్రీ సత్యసాయి సేవా సంస్థల పూర్వ అధ్యక్షులు, జాతీయ ఆధ్యాత్మిక దిగ్గజము డా.నలబాల అంజనయ్య ఆదివారం రాత్రి మరణించారు. డా.నలబాల ఆంజనయ్య సత్యసాయి సేవా సంస్థల ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులుగా 2002 నుండి 2010 వరకు అద్వితీయమైన సేవలు స్వామికి అందించారు. రాష్ట్ర, జాతీయస్థాయిలో స్వామివారి దివ్యచరిత్రను సత్యసాయి సేవా సంస్థల నియమ నిబంధనల గురించి, వాటి ఆవిర్భావం, జాతీయ, అంతర్జాతీయ శ్రీ సత్యసాయి సేవ సంస్థల సమావేశాలలో తీసుకొనిబడిన నిర్ణయాలను గురించి అనర్గళంగా తెలియజేయగలిగిన ఏకైక వక్త నలబాల అంజనయ్య. సోమవారం మధ్యాహ్నం ఉరవకొండ పట్టణంలో ఆయన అంత్యక్రియలు జరిగాయి. కార్యక్రమంలో సత్యసాయి సేవా సంస్థల సేవాదళ్ జాతీయ కోఆర్డినేటర్లు కోటేశ్వరరావు, శశిబాల, జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర మూర్తి (అనంతపురం), సత్యనారాయణ మూర్తి (శ్రీ సత్య సాయి జిల్లా), జిల్లా బాలవికాస్ మహిళా విభాగం కోఆర్డినేటర్ గీత సుకుమార్, డాక్టర్ శైలజ, సేవాదళ్ కోఆర్డినేటర్ వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

సీపీఐ నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-నార్పల :- మండల పరిధిలోని చామలూరు గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సోమవారం పంచాయతీ కార్యదర్శి మాధవీలతకు సీపీఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికి అధికారంలోకి వచ్చి పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పేదలు అద్దె ఇళ్లల్లో కాకుండా సొంత ఇళ్లలో వుండే పరిస్థితి కల్పిస్తే ప్రతీ పేద కుటుంబానికి నెలకు ఐదు నుంచి 6 వేల రూపాయలు వరకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పేదలందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు వంతున ఇళ్ల స్థలాలు ఇస్తామని,అదే విధంగా రూ.5లక్షలతో ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది మాసాలు దాటినా ఇంతవరకు ఏ హామీ నెరవేర్చ లేదన్నారు.రాష్ట్రంలో అనేకమంది ఇల్లు లేని పేద ప్రజలు ఉన్నారని పేద ప్రజల తరఫున సిపిఐ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చెయ్యలేదని, సహాయ కార్యదర్శి చాపల రామాంజి, పార్టీ సీనియర్ నాయకుడు సుధాకర్, సూరి,అల్తాఫ్ ఉమాపతి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులందరికీ సమాన వేతనం ఇవ్వాలి..

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం : మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరికి సమాన వేతనాలు ఇవ్వాలని సోమవారం ఎఐటియుసి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ధర్నా చేపట్టారు. ధర్నాను ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఏ శాఖ చేయనటువంటి పనులను మున్సిపల్ ఉద్యోగస్తులు క్రమం తప్పకుండా నిజాయితీగా పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం వేతనాలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రతిపక్షస్థానంలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని ప్రగల్భాలు పలికిన నేటి తొమ్మిది నెలలు కావస్తున్నప్పటికి పరిష్కార దిశగా పయనించలేదని రాజారెడ్డి విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎక్కడ కూడా కార్మికుల గురించి మాట్లాడిన ప్రస్తుత బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. తక్షణమే సమ్మెలో ఇచ్చిన గెజిట్ డిమాండ్లు అమలు చేయాలని కోరారు. అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో సమస్యలు లేకుండా చేస్తామన్న డిప్యూటీ సీఎం పదవి చేపట్టి కొన్ని నెలలు గడుస్తున్న కేవలం దేవాలయాలకు బిజెపి పెద్దలకు భజన చేయడమే సరిపోయిందన్నారు. నారా లోకేష్ రెడ్‌బుక్ అమలులో బిజీగా ఉన్నారే తప్పా పనిచేసేందుకు పనిముట్లు ఇవ్వకపోతే ఏ విధంగా పనిచేస్తారని లోకేష్‌ను ప్రశ్నించారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ రాజేష్ గౌడ్, ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వి కృష్ణుడు, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.చిరంజీవి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నరసయ్య, కోశాధికారి వేణుగోపాల్, జిల్లా సమితి సభ్యులు తిరుమలయ్య నాయుడు ప్రసాద్,ఎర్రప్ప, హసేన్, చిన్నా, రామాంజనేయులు మున్సిపల్ యూని యన్ నాయకులు శివ, కుల్లారెడ్డి, లక్ష్మీనారాయణ, శంకర, తిమ్మప్ప సాయి మల్లీ, కాంతమ్మ, వరలక్ష్మి కాంతమ్మ పాల్గొన్నారు.

మహిళా సాధికారతపై వ్యాసరచన పోటీలు ..

విశాలాంధ్ర- తాడిపత్రి: మహిళ సాధికారతపై రూరల్ సీఐ శివగంగాధర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థినిలకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సోమవారం మండల పరిధిలోని పుట్లూరు రోడ్డు రెడ్డి కాలనీ, నందలపాడు ఆంజనేయ మాన్యం వద్ద ఉన్న కేజీబీవీ, గన్నేవారిపల్లి పంచాయతీలోని పాఠశాలల నందు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారత వారోత్సవాలు నిర్వహించారు. అందులో భాగంగానే మహిళల సాధికారత అంటే ఏమిటి, మహిళలు సమాజంలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఏ విధంగా కృషి చేయాలి, మహిళలకు ఏదైనా సమస్య వచ్చినప్పుడు వాటి ఎలా ఎదుర్కోవాలి అనే విషయాలపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై ధరణి బాబు, పోలీస్ సిబ్బంది, ఆయా పాఠశాలల ఉపాధ్యాయునిలు పాల్గొన్నారు.

నేలకు వాలిన విద్యుత్ స్తంభాలు

విశాలాంధ్ర కనేకల్ : మండల కేంద్రంలోని దిగువ గేరి నుండి మాల్యంకు వెళ్లే దారిలో ఉన్న మధ్యలో గల పచ్చని పొలాల పక్కన ఉన్న పెద్ద లైన్ల గల విద్యుత్ స్తంభాలు కొన్ని నేలకు వంగిపోతున్నాయి. వీటిని చూసీచూడనట్లు విద్యుత్ శాఖ అధికారులు వదిలేశారు. కొన్ని రోజులు ఇలాగే వదిలేస్తే ఆ వరుసలో ఉన్న విద్యుత్ స్తంభాలు ఒకటి ఒకటి నేలకు వాలిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ తీగల నుండి మనుషులకు పశువులకు ఆ దారిలో వెళుతున్న వారికి ప్రణ నష్టం జరిగే అవకాశం ఉన్నది అని ప్రజలు చెబుతున్నారు, కనీసం ఇకనైనా వీటిని గుర్తించి విద్యుత్ శాఖ వారు ఈ స్తంభాలను యథాస్థానంలో సరిచేసి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

బదిలీల చట్టంలోని అసంబద్ధతను తొలగించండి..

ఎస్‌టియు డిమాండ్..

విశాలాంధ్ర బ్యూరో అనంతపురం: ఉపాధ్యాయ బదిలీలకు సంబంధించి ప్రభుత్వం త్వరలో తీసుకొస్తున్న బదిలీల చట్టంలోని అసంబద్ధాలను తొలగించాలని ఎస్టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ఎన్. రమణారెడ్డి, ఎన్.రామాంజనేయులు డిమాండు చేశారు. సోమవారం ఈ సందర్భంగా ఎస్టీయూ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపాధ్యాయుల బదిలీలకు సంబంధించి ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టంలో ఉపాధ్యాయులకు అందరికీ న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం రూపొందించే చట్టానికి సంబంధించి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల నుండి సలహాలు చూసినలను అడిగిన నేపథ్యంలో స్టేషన్ పాయింట్లు, సర్వీస్ పాయింట్లకు సంబంధించి ఏ ఉపాధ్యాయుడు నష్టపోకుండా అందరికీ ఆమోదయోగంగా ఉండేలా చూడాలని వారు కోరారు. స్పెషల్ కేటగిరి, ప్రిఫరెన్సీఎల్ కేటగిరి లకు సంబంధించి సంఘాలు ఉపాధ్యాయుల నుండి వచ్చిన వినతులను పరిశీలించి అసంబద్ధాలను తొలగించాలని తెలిపారు. నెగిటివ్ పాయింట్లు తొలగించాలని, రీ అపాయింట్ మెంట్ సంబంధించి పోస్టు పోయిన ఉపాధ్యాయులకు బదిలీల్లో ప్రాధాన్యత కల్పించాలని డిమాండు చేశారు.సమావేశంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సూర్యుడు, రాష్ట్ర కార్యదర్శి చంద్రశేఖర్, రాష్ట్ర మున్సిపల్ కన్వీనర్ ఫణి భూషణ్, రాష్ట్ర కౌన్సిలర్స్ శివయ్య చారి, కృష్ణమోహన్, జిల్లా, మండల నాయకులు బాబ్జి నాయక్, చలపతి, చంద్రశేఖర్ స్వామి, డేనియల్, మల్లికార్జున, రామకృష్ణ, శ్రీనివాసులు, నారాయణ స్వామి, హరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

జగనన్న కాలనీ ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి..

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్

విశాలాంధ్ర,శింగనమల : మండల కేంద్రంలోని జగనన్న కాలనీ అక్రమంగా ఆక్రమించుకుంటున్నారని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని, భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యవర్గ సభ్యులు చిన్నప్ప యాదవ్ ఆధ్వర్యంలో తాసిల్దారు బ్రహ్మయ్య వినతి పత్రం సమర్పించారు, ఈ సందర్భంగా చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ గత వైయస్సార్ ప్రభుత్వ హయాంలో జగనన్న కాలనీని ఏర్పాటు చేసి లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేశారని, ఇప్పుడు జగనన్న కాలనీలు పూర్తిగా ఆక్రమణలకు గురయ్యాయని, తక్షణమే అధికారులు స్పందించి ప్లాట్లు రోడ్లు సర్వే చేయించి, ప్రభుత్వ సొమ్ము ఆక్రమణలకు గురి కాకుండా చూడాలన్నారు, జగనన్న కాలనీలో ప్రభుత్వ మిగులు స్థలాలు ఉన్నాయని, ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి ఇంటి స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సి, వెంకటేష్ ఏపీ రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు మధు యాదవ్, చేనేత సంఘం మండల కార్యదర్శి మధు, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు మునిస్వామి, రైతు సంఘం మండల అధ్యక్షులు బయన్న, దుబ్బన్న, చంద్ర నాయక్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం, వైసీపీ నుంచి సీపీఐలోకి 31 కుటుంబాలు చేరిక

విశాలాంధ్ర, గుంతకల్: సిపిఐ పార్టీ చేస్తున్న కార్యక్రమాలపై ఆకర్షితులై సిపిఎం పార్టీ నుండి అలాగే వైయస్సార్ పార్టీ నుంచి 30 కుటుంబాలు గుంతకల్ సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు గోవిందు నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్ ఆధ్వర్యంలో సిపిఎం నాయకులు దాసరి శ్రీనివాసులు అనుచర వర్గంనికి అలాగే ఐదవ వార్డు వైఎస్ఆర్పిపి నుంచి మధు వర్గానికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.

ఈ సందర్భంగా సోమవారం పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు గోవింద్ మాట్లాడుతూ పేద ప్రజలకు ఎక్కడ సమస్య వచ్చినా ముందుండి పోరాడేది సిపిఐ పార్టీ కనుక పార్టీ కార్యకర్తలు అభిమానులు క్రమశిక్షణతో మెలగాలని అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్ ఏఐటీయూసీ మండల అధ్యక్షులు తలారి సురేష్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర సిపిఐ నాయకులు ప్రసాదు నూర్ మొహమ్మద్ ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకటనాయక్ కొండయ్య, ఆటోచూరి, శివ, వలి భాష పాల్గొన్నారు.

ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిని మోడల్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు

జాయింట్ కమిషనర్ సెకండరీ హెల్త్ డాక్టర్ రమేష్ కిషోర్

విశాలాంధ్ర, ఉరవకొండ : ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిని అత్యాధునిక వసతులతో మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దడానికి చర్యలు చేపడుతున్నట్లు జాయింట్ కమిషనర్ సెకండరీ హెల్త్ డాక్టర్ రమేష్ కిషోర్ తెలిపారు. సోమవారం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రిని డాక్టర్ రమేష్ కిషోర్‌తో పాటు వైద్య బృందం పరిశీలించి ఆసుపత్రి స్థితిగతులను స్థానిక డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, స్పెషల్ చీఫ్ సెక్రెటరీ హెల్త్ కృష్ణ బాబు, సిరి తదితర ఉన్నత స్థాయి అధికారులు ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా, మోడల్ ఆసుపత్రిగా రూపుదిద్దేం దుకు చర్యలు తీసుకుంటున్నారని వారి ఆదేశాలు మేరకు ఆసుపత్రిని పరిశీలించామన్నారు. మోడల్ ఆసుపత్రిగా రూపుదిద్దుకోవడానికి కావలసిన వసతులు, అదనపు గదులు, డాక్టర్లు బడ్జెట్ తదితర అనేక అంశాలను తాము పరిశీలిం చామన్నారు. ప్రణాళిక రూపొందించి ప్రభుత్వానికి పంపుతున్నామని రెండు మూడు నెలలలోనే ఉరవకొండ ప్రభుత్వాసుపత్రి రూపురేఖలు మారునున్నట్లు తెలిపారు. ప్రస్తుతం రోజుకి 400 మంది ఓపీ జరుగుతోందని వైద్య సేవలు కూడా సంతృప్తికరంగా ఉన్నాయని ఫిజీషియన్, పీడియాటికల్ డాక్టర్లు తప్ప మిగిలిన డాక్టర్లు అందుబాటులో ఉన్నారని భవిష్యత్తులో కార్డియాలజిస్టు, న్యూరాలజిస్ట్, నెఫ్రాలజిస్టులు కూడా రోగులకు అందుబాటులో ఉండేలా ప్రణాళికను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్య బృందంలో జాయింట్ డైరెక్టర్ ఏపీ స్నాక్స్ డాక్టర్ ప్రసూన, బయో మెడికల్ ఇంజనీర్ సందీప్‌రెడ్డి, స్వప్న సింధు, ఎస్పీఓ పురుషోత్తం, డిసి హెచ్ఎస్ పాల్ రవికుమార్ పాల్గొన్నారు.

సూపర్ చెక్ రికార్డులను పరిశీలించిన ట్రైనీ కలెక్టర్ వినూత్న

విశాలాంధ్ర, ఉరవకొండ : 2024 రబీ సీజన్‌కు సంబంధించిన సూపర్ చెక్ రికార్డులను సోమవారం జిల్లా ట్రైని కలెక్టర్ వినూత్న పరిశీలించారు. సోమవారం ఉరవకొండ మండలం పెద్ద ముష్టూరు గ్రామంలోని చిన్న హనుమప్ప పొలాన్ని మరియు రాకెట్ల గ్రామానికి చెందిన ఉదయలక్ష్మి పొలాలను సూపర్ చెక్‌లో భాగంగా చెల్లించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి శుభకర ఆర్ఎస్కే సిబ్బంది భీమేష్, రాధిక, రామ్మూర్తి, రైతులు పాల్గొన్నారు.

సీతారామ్ జిందాల్ ఫౌండేషన్ నుండి మిట్స్ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

విశాలాంధ్ర- జేఎన్టీయూ ఏ: మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సైన్స్ (మిట్స్) ప్రతిష్టాత్మకమైన సీతా రామ్ జిందాల్ ఫౌండేషన్ స్కాలర్‌షిప్ ప్రోగ్రామ్ కింద 20 మంది ఏం.సి.ఏ విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు లభించాయని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. మెరిట్‌ను దృష్టిలో ఉంచుకొని అర్హులైన విద్యార్థులను వారి విద్యా ప్రయాణంలో ఆదుకోవడా నికి ఆర్థిక సహాయం అందించామన్నారు. విద్యార్థికి కనీసం రూ. 9,000 నుండి గరిష్టంగా రూ. 14,400 వరకు ఈ స్కాలర్షిప్‌లు లభించాయని అన్నారు. ప్రతిభావంతులైన విద్యా ర్థులను గుర్తించి ప్రోత్సహించినందుకు సీతారామ్ జిందాల్ ఫౌండేషన్‌కు కళాశాల కరెస్పాండెంట్ విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో స్టూడెంట్ వెల్ఫేర్ ఆఫీసర్ డాక్టర్ సమీనా, మౌలాలి పాల్గొన్నారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర, గుత్తి మున్సిపాలిటీలో మొత్తం మూడు పరీక్షా కేంద్రాల్లో సోమవారం ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ పరీక్షలు పకడ్బందీగా ప్రారంభమ య్యాయి. మోడల్ స్కూల్, ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల, మహాత్మ జూనియర్ కళాశాలలో ఉదయం 9 గంటలకు పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షా కేంద్రాల వద్ద సీఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు విద్యార్థులను చెక్ చేసి లోపలికి అనుమతించారు.

డాక్టర్ రోహిణినాథ్‌ను సన్మానించిన గుత్తి ప్రజలు

విశాలాంధ్ర గుత్తి : పట్టణానికి చెందిన డాక్టర్ రోహిణి నాథ్ జిల్లా కేంద్రంలోని మెడికల్ కళాశాలలో ప్రభుత్వ వైద్యులుగా విధులు నిర్వహిస్తూ ఎండి కోర్సులో జనరల్ మెడిసిన్ గా ఉత్తీర్ణత సాధించారు. ఆదివారం డాక్టర్ రోహిణాత్ ఎండి ని పలువురు శాలువాలు కప్పి, కేక్ కట్ చేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ రోహిణాత్ మాట్లాడుతూ నా అభ్యున్నతికి సహకరించిన గురువులకు వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటినుంచి భవిష్యత్తులో తాను ఎండిగా జనరల్ మెడిసిన్ ప్రజలకు మెరుగైన సేవలు అందజేస్తానని ఆశాభావం వ్యక్తం చేశారు.

మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు

విశాలాంధ్ర, యాడికి : మండల పరిధిలోని బోయరెడ్డి పల్లి గ్రామంలో నివసిస్తున్న కుక్కల నరసమ్మ అనారోగ్యంతో సోమవారం ఉదయం మృతి చెందడం జరిగింది. మృతురాలికి భర్త కొన్నేళ్ల కిందటే మృతి చెందాడు.. మృతురాలికి కొడుకులు ఎవరు లేకపోవడం చేత ఆమె మరిది కుక్కల ఓబులేసు యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి సమాచారం ఇవ్వడంతో యాడికి నుంచి బోయరెడ్డిపల్లి గ్రామానికి ఫౌండేషన్ సభ్యులు వెళ్లి కుక్కల నరసమ్మ అంత్యక్రియలు వారి సాంప్రదాయ పద్ధతిలో పూర్తి చేశారు. కార్యక్రమంలో యాడికి మే ఐ హెల్ప్‌యు ఫౌండేషన్ సభ్యులు, వేడుకాపుర ఫౌండేషన్ సభ్యులు బండారు బాలకృష్ణ, చందగాని ధృవనారాయణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, వంకం కొండయ్య, టి.లక్ష్మీకాంతమ్మ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మెట్టు గోవింద రెడ్డి..

విశాలాంధ్ర కనేకల్ : ఉరవకొండ : నియోజకవర్గం కూడేరు వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కనేకల్ మండలం పరిధిలో ఉన్న పూలచెర్ల గ్రామానికి చెందిన వై.సీపీ కార్యకర్త మహాబలేష్ భార్య, వారి కుటుంబ సభ్యులు మృతి చెందారు. విషయం తెలుసుకొన్న రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త శ్రీ మెట్టు గోవిందరెడ్డి జిల్లా హాస్పటల్‌లో మహాబలేష్‌ని ఓదార్చారు. అనంతరం మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ మహాబలేష్ కుటుంబ సభ్యులు రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరూ ప్రయాణ సమయంలో తగు జాగ్రత్తలు తీసుకుని క్షేమంగా గమ్యస్థానానికి చేరుకోవాలని తెలిపారు. పరామర్శించిన వారిలో కణేకల్ మండల కన్వీనర్ బ్రహ్మానందరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మారేంపల్లి మారెన్న, మండల ఉపాధ్యక్షులు, వేమన్న పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 4, మార్చి 2025

అదానీ విద్యుత్ కర్మాగారంతో నష్టపోతున్న రైతులు

విశాలాంధ్ర, తాడిమర్రి : మండల పరిధిలోని దాడి తోట పెదకోట్ల రెవెన్యూ పరిధిలో అదాని హైడల్ విద్యుత్ కర్మాగారం నిర్మాణ పనులతో చిల్లకుందాయపల్లి గ్రామానికి చెందిన 12 మంది రైతుల బోరు బావులు వారం రోజుల్లో అడుగంటిపోయాయి. ఇందుకు హైడల్ విద్యుత్ కర్మాగారమేనని చిల్ల కొండయ్య పల్లి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలో ఎంత కరువు వచ్చినప్పటికీ ఇటువంటి విధంగా బోరు బావులు ఒక్కసారిగా నీరు అడుగంటి పోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ గ్రామంలో 120 మంది రైతులకు 20 వేల చీనీ చెట్లు సాగులో ఉన్నాయి.. అందులో భాగంగా అంతర్ పంటలో భాగంగా కనకంబరాలు పూలు, టమోటా మిరప అంతర్ పంటలు సాగు చేస్తున్నారు ఈ నేపథ్యంలో చిల్ల కొండయ్య పల్లి వాసి చెడిపోతుల శివయ్య జోల్లి రెడ్డి నాగార్జున బనగానపల్లి రాజకీయప్ప తదితర రైతులు గతంలో ఉన్న ఒక్క పోరుబావిని వినియోగించి పంట సాగు చేసేవారు. ప్రస్తుతం చేపడుతున్న అదాని విద్యుత్ కర్మాగారం వల్లే బోరు బావుల్లో నీరు పడిపోతోందని మండిపడుతున్నారు.

గతంలో 100 నుంచి 300 అడుగుల లోపే బోరు బావులలో నీరు పుష్కలంగా లభించేవని చెబుతున్నారు. అలాగే నష్టపోయిన చిలకొండయ్యపల్లి రైతులకు చుట్టూ నీరు ఉన్న ఒక్కసారిగా నీరు తగ్గిపోవడం వల్ల ఆత్మహత్య చేసుకోవాలా వలస వెళ్లి ప్రాణాలను కాపాడుకోవాలా అనే ఆలోచనలో ఉన్నారు. దీనికి తగిన పరిష్కారం ప్రభుత్వం సమీపానగల చిత్రావతి రిజర్వాయర్ నుండి ఎత్తిపోతల పథకం ద్వారా 3 నెలల పాటు సాగునీరు అందించాలని రైతులు కోరారు. అలాగే దాడి తోట గ్రామానికి చెందిన చిన్న సుబ్బారెడ్డి పెద్ద సుబ్బారెడ్డి రమణారెడ్డి వారితో పాటు పదిమంది రైతులకు ఈ కర్మాగారం నిర్మాణంలో భాగంగా నిల్వ ఉంచి మట్టికుప్ప వల్ల అక్కడ నిర్మాణం కోసం కాంక్రీట్ లో భాగంగా ఉపయోగించే చిన్న పాటి రాతి కోసం స్టోన్ క్రషర్ల వల్ల వస్తున్న దుమ్ము వల్ల దాటి తోట గ్రామ రైతుల ప్రజలు తమ పంటను అమ్ముకునే సౌకర్యం లేనందున, పంటకు నష్టపరిహారం చెల్లించాలని కోరుతున్నారు.

గత నెల ఫిబ్రవరి 10వ తారీఖున అదాని కంపెనీ వారిని కోరడం ద్వారా మార్చి 1వ తేదీ లోపు తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని, ఆదానీ యాజమాన్యం వారు తగిన న్యాయం చేయకపోవడం వల్ల ఈరోజు దాడి తోట గ్రామం రైతులు మరొకసారి ట్రాక్టర్ వాహనాలు అడ్డుపెట్టి తమ నిరసనను తెలియజేయగా తాడిమర్రి మండలం పోలీస్ స్టేషన్ అధికారి ఎస్సై కృష్ణవేణి యాదవ్ రైతులకు న్యాయం చేకూరేలా అదానీ యాజమాన్యంతో మాట్లాడి హార్టికల్చర్ వారు నివేదికను అనుసంధానం చేసుకొని నష్టపోయిన రైతులకు తగిన న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు.

హత్య చేసిన వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి మండలం వెంగళమ్మ చెరువు వద్ద వ్యక్తి దారుణ హత్య కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ విజయ్‌కుమార్ తెలిపారు. సోమవారం డీఎస్పీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వెంగళమ్మ చెరువు వద్ద మామిడి తోటలో వ్యక్తి దారుణ హత్య కేసును ఐదు రోజుల వ్యవధిలోని పుట్టపర్తి పోలీసులు ఛేదించారు. డిఎస్పి విజయ్ కుమార్ పుట్టపర్తిలో కేసు వివరాలను వెల్లడించారు. వెంగళమ్మ చెరువులో నివాసముంటున్న చియ్యేటి నగేష్ భార్య సునీత బుడ్డన్న గారి దివాకర్ అనే యువకుడితో వివాహేతర సంబంధం కొనసాగిస్తోంది. ఈ విషయం తెలిసి నగేష్ భార్యను మందలించి పద్ధతి మానుకోవాలని హెచ్చరించారు. దీంతో సునీత దివాకర్ ఇద్దరు కలిసి నగేష్‌ను అంతమొం దించాలని ముందస్తు పథకం ప్రకారం గ్రామసమీపంలోని మామిడి తోటలోకి దివాకర్ నగేష్‌ను ద్విచక్ర వాహనంలో తీసుకెళ్లి గత నెల 28వ తేదీన మద్యం తాగించి కొడవలితో అతికిరాతకంగా నరికి చంపాడు. దివాకర్ నగేష్‌ను ద్వి చక్రవాహనంపై తీసుకెళుతుండగా గమనించిన నగేష్ బంధువులు అతని ప్రశ్నించగా దాటవేత సమాధానమిచ్చాడన్నారు. మృతుని తమ్ముని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దివాకర్‌ను సోమవారం రోజున కర్ణాటక నాగేపల్లి వద్ద అదుపులోకి తీసుకుని విచారించగా నేరం అంగీకరించాదన్నారు. నిందితుడి సమాచారం మేరకు సునీతను కూడా అదుపులోకి తీసుకున్నారన్నారు. చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులను ఎస్పీ రత్న అభినందించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు సీఐ సురేష్, రూరల్ ఎస్సై లింగన్న, బుక్కపట్న ఎస్ఐ రామకృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడికి తరలివెళ్లిన సీపీఐ నాయకులు

విశాలాంధ్ర-తలుపుల: కలెక్టరేట్ ముట్టడికి సోమవారం మండలం నుంచి సీపీఐ కార్యకర్తలు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకులు మాట్లాడుతూ నిరుపేదలకు ఇంటి పట్టాలు అందించడమే లక్ష్యంగా కమ్యూనిస్టు పార్టీ తరఫున పోరాడుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కౌన్సిలర్ సభ్యుడు హసన్, ఎల్వి రమణ, దళిత పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అంజన్న బాబు, సిద్దయ్య అశోక్ పాల్గొన్నారు..

తాడిమర్రి మండలం నుంచి

విశాలాంధ్ర, తాడిమర్రి .. మండల పరిధిలోగల గ్రామాల నుంచి సోమవారం సిపిఐ మండల కార్యదర్శి బికె లక్ష్మీనారాయణ వారి ఆధ్వర్యంలో 500 మంది సిపిఐ జెండాలు పట్టుకుని ర్యాలీగా పుట్టపర్తికి బయలుదేరి వెళ్లారు జిల్లాలో పేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ , సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట సీపీఐ కార్యకర్తలతో కలిసి కలెక్టరేట్ వద్ద భారీ ర్యాలీ చేపట్టారు. ఆ భారీ ర్యాలీలో పాల్గొన్నామని తాడిమర్రి సీపీఐ మండల కార్యదర్శి బికే లక్ష్మీనారాయణ తెలిపారు. మండల పరిధిలోని దాటుతోట చిల్ల కొండయ్యపల్లి పెద్దకోట్ల అగ్రహారం మరువపల్లి పిన్నదరి గ్రామాల నుంచి అధిక సంఖ్యలో సిపిఐ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సబ్సిడీ జొన్నలు పంపిణీ చేసిన జెడ్పీటీసీ..

విశాలాంధ్ర-అగళి : 75 శాతం సబ్సిడీ తో ప్రభుత్వం అందిస్తున్న జొన్నలను సోమవారం జడ్పీటీసీ ఉమేష్ పంపిణీ చేశారు.స్థానిక పశువైద్యకార్యాలయం లో మండల జెడ్పిటిసి ఉమేష్ ఆధ్వర్యంలో రైతులకు పశుపోషణకు ప్రత్యామ్నాయ పంటగా రైతులు నాటుకోవడానికి జొన్న విత్తనాలు పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 75 శాతం సబ్సిడీతో పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు. ప్రతి రైతు విత్తనాలను తీసుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అనంతరం పశు వైద్యశాలలో తమ పేర్లను రిజిస్టర్ చేసుకున్న రైతులందరికీ జొన్నలను టిడిపి నాయకుల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పశువైద్యశాల సిబ్బంది వెటర్నరీ అసిస్టెంట్ శివకుమార్, నాయకులు రాజగోపాల్ కమ్మరి శివన్న కరియన్న నాయకులు, రైతులు పాల్గొన్నారు.

అర్హులైన నిరుపేదలందరికీ ఇంటి స్థలాలు మంజూరు చేయాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్
అశేష జనవాహిని మధ్య భారీ ర్యాలీ
కలెక్టరేట్ ముందు మహాధర్నా

విశాలాంధ్ర-పుట్టపర్తి: జిల్లావ్యాప్తంగా ప్రతి నిరుపేదకు ఇంటి స్థలాలు మంజూరు చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పేర్కొన్నారు. ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం పుట్టపర్తి ఎరుపుమయంగా మారింది. సోమవారం వేమయ్య యాదవ్ అధ్యక్షతన ఇల్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఎర్రజెండాలు చేతబట్టిన నిరుపేదలు సిపిఐ ఆధ్వర్యంలో చిత్రావతి బ్రిడ్జి వద్ద నుంచి హనుమాన్ కూడలి మీదుగా కలెక్టరేట్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఎదుట బైఠాయించి మహాధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య మాట్లాడుతూ ప్రతిపక్ష నేతగా గతంలో చంద్రబాబు పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి రూ.4 లక్షలు కేటాయించి ఇల్లు నిర్మిస్తామని హామీని మేనిఫెస్టోలో పొందుపరచారని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు కావస్తున్నా ఇంతవరకు ఈ అంశం గురించి ప్రస్తావించకపోవడం శోచనీయమన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించలేదన్నారు. పట్టణ ప్రాంతాల్లో 2సెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో 3సెంట్లు స్థలాలు మంజూరు చేయాలన్నారు. పేదల సొంతింటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి పదివేల కోట్ల రూపాయల కేటాయించాలన్నారు. అదేవిధంగా గతంలో టిడిపి ప్రభుత్వం నిర్మించి నిర్మాణ దశలోనే మిగిలిపోయిన టిడ్కో ఇళ్లను పూర్తి చేసి లబ్దిదారులకు అందజేయాలన్నారు. ఈ సమస్యలు పరిష్కరించాలని అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం హెచ్చరించారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేమనారాయణ, మహాదేవ్, కాటమయ్య, వృకాసం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బాలస్వామి, కదిరప్ప, కుల్లాయప్ప, మహిళా సంఘం జిల్లా నాయకులు జయలక్ష్మి, ఆదిలక్ష్మి, ఏఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేంద్ర, చంద్రశేఖర్ రెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరసింహులు, రాజా, ఏఐటీయూసీ జిల్లా నాయకులు మధు నాయక్, బాలు, డి.హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామకృష్ణ, అంజన్ బాబు, చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ వెంకటనారాయణ, వెంకట సాయి, పట్టణ కార్యదర్శులు లియాకత్, వినోద్ రవికుమార్, వేనుగొండ, వెంకటేష్, నియోకవర్గ కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఒంటిపూట బడులు ప్రారంభించండి : ఎస్టీయూ

విశాలాంధ్ర-నంబులపూలకుంట: జిల్లాలో ఉష్ణోగ్రతలు రోజు రోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వెంటనే ఒంటిపూట బడులు ప్రారంభించాలని ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎండలు మండుతున్న వేళ రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు పెరిగి వడగాలులు వీచే ప్రమాదముందని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో పిల్లల ఆరోగ్య రీత్యా వెంటనే ముందస్తుగా పాఠశాలలకు ఒంటిపూట బడులు ప్రారంభించా లని తెలిపారు. ఉదయం 10 గంటలు దాటితే చాలు ఎండ వేడి అధికంగా ఉండడంతో పిల్లలకు వడదెబ్బ తగిలి, అనారోగ్య సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉన్నదని తెలిపారు. కావున ప్రభుత్వం స్పందించి తక్షణం ఒంటిపూట బడులు నిర్వహించేందుకు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు రామాంజనే యులు యాదవ్, శివయ్య, గోవర్ధన్ రెడ్డి, షఫీ,రమణయ్య, సుదర్శన్ గోపాల్, రామ్మోహన్, లాలూ సాబ్, తదితరులు పాల్గొన్నారు.

మహా ధర్నాకు తరలిన సిపిఐ శ్రేణులు..

విశాలాంధ్ర-తనకల్లు: ఇల్లు లేని నిరుపేదలందరికీ గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు స్థలంతో పాటు ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షలు మంజూరు చేయాలని, అంతే కాకుండా నిర్మాణానికి కావాల్సిన ఇసుక, సిమెంట్, ఐరన్, లాంటి అందజేయాలని అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు నాయుడు టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలాలు ఇచ్చి తామె ఇల్లు కట్టిస్తామని చెప్పిన హామీని వెంటనే నెరవేర్చాలని కలెక్టరేట్ ఎదుట జిల్లా సిపిఐ నాయకుల ఆధ్వర్యంలో జరగబోయే మహా ధర్నాకు మండలంలోని సీపీఐ సీఐఎల్‌తో పాటు నిరుపేదలు భారీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డప్ప సిపిఐ నాయకులు ఆనంద్ రవి అంజి సుగుణమ్మ గౌరమ్మ సరస్వతి, కార్య కర్తలు పాల్గొన్నారు.

ఉత్సవాల విజయవంతంలో అధికారుల పాత్ర భేష్..

విశాలాంధ్ర-లేపాక్షి: లేపాక్షి దుర్గా వీరభద్ర పాపనేశ్వర స్వాముల శివరాత్రి బ్రహ్మరథోత్సవాలు విజయవంతం కావడానికి ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చొరవ చూపి సహాయ సహకారాలు అందించారని ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం ఆలయం నాట్యమండపంలో ప్రభుత్వ అధికారుల ఆత్మీయ అభినందన సభ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదట అధికారులు అందరితో కలిసి దుర్గా వీరభద్ర పాపనేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆశీర్వాద మండపంలో అధికారులకు ఆలయ అర్చకులు ఆశీర్వాదం చేశారు. అనంతరం చైర్మన్ శాఖల వారీగా బ్రహ్మోత్సవాల జ్ఞాపికను అందజేశారు. అనంతరం చైర్మన్‌కు డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఏటా శివ రాత్రి ఉత్సవాలతో పాటు దసరా ఉత్సవాలను దేవాలయంలో పెద్దఎత్తున నిర్వహిస్తున్నామని, భవిష్యత్తులో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని, అధికారులు ఇదేవిధంగా సలహాలు సూచనలతో పాటు తమ బాధ్యతలు నిర్వహించాలని పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో కార్య నిర్వహణ అధికారి నరసింహమూర్తి, సీఐ ఆంజనేయులు, రూరల్ సీఐ జనార్ధన్, సిఐ కరీం, ఎస్ఐ మునీర్ అహ్మద్, నరేంద్ర, ఎంఈఓ నాగ రాజు నాయక్, వ్యవసాయ అధికారి శ్రీలత, డిప్యూటీ తహసీల్దార్ కుమార్‌రెడ్డి స్వామి, విద్యుత్‌శాఖ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో నరసింహమూర్తి, టూరిజం మేనేజర్ లక్ష్మణరావు, కేంద్ర పురావస్తు శాఖ అధికారి రాము పాల్గొన్నారు.

సిద్దయ్య గుట్ట ఆలయాన్ని పరిశీలించిన టిటిడి ఇంజనీరింగ్ అధికారులు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని సిద్దయ్య గుట్టలో వెలిసిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాన్ని టీటీడీ ఇంజనీరింగ్ ఎస్ఈ. మనోహర్, జే ఈ దివాకర్ పరిశీలించారు. గత కొన్ని నెలల కిందట ఆలయ కమిటీ చైర్మన్ సంకారపు జయశ్రీ, సభ్యులు కలిసి టీటీడీ బిఆర్ నాయుడుకు ఆలయ నిర్మాణమునకు సహకరించాలన్న దరఖాస్తులు అందజేశారు. ఈ నేపథ్యంలో తిరుమల తిరుపతి నుంచి వచ్చిన ఇంజనీరింగ్ అధికారులకు జయశ్రీ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ నిర్మాణపు పనులను వివరించారు. ఆలయ కట్టడ నిర్మాణం పట్ల టిటిడి అధికారులు సంతృప్తిని వ్యక్తం చేశారు. అనంతరం చైర్మన్ సంకారపు జయ శ్రీ మాట్లాడుతూ తాము ఇచ్చిన వినతి మేరకు టీటీడీ అనుగ్రహంతో నిర్మాణం చేపట్టుటకు ఒక సంకేతం రావడం సంతోషించదగ్గ విషయమని తెలిపారు. టీటీడీ ద్వారా మెయిన్ రోడ్డు దగ్గర ఆర్చ్, టీటీడీ కళ్యాణమండపం, ఉంజల సేవ అవసరమని తెలపడం జరిగిందని తెలిపారు. ఆలయ కమిటీ దాతల సహకారంతో గుడి నిర్మాణం జరుగుతోందని ఇంకా రూ.6 కోట్ల అవసరం ఉందని, 2026 సంవత్సరం నాటికి పనులు పూర్తి చేస్తామన్నారు. 500 సంవత్సరాల అతి పురాతనమైన ఆలయము అయినందున నూతన నిర్మాణ పనులు చేపట్టామని, టీటీడీ ఇంజనీరింగ్ అధికారుల ప్రతిపాదనలతో మాకు తప్పక సహాయం అందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు నరేందర్ రెడ్డి, గంగిరెడ్డి ,టైలర్ కృష్ణ ,శ్రీనివాసరెడ్డి, పుట్లూరు నరసింహులు, జూజారు ప్రకాష్, అవినాష్ ,కలవల మురళీధర్, డిజైనర్ తపతి నాగరాజు, ఓవి ప్రసాద్ పాల్గొన్నారు.

సకాలంలో సరుకులు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ సకాలంలో నిత్యావసర సరుకులను తప్పనిసరిగా పంపిణీ చేయాలని ఆర్డీవో మహేష్ తెలిపారు. సోమవారం ఆర్డీఓ కార్యాలయంలో అర్బన్, రూరల్ ఎండియు ఆపరేటర్స్, ఎఫ్.పి షాప్ డీలర్‌తో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజలు అభిప్రాయాలు తెలియజేస్తారని, ముఖ్యంగా రేషన్ నాణ్యత, సమయపాలన ,ఎండియు వెహికల్ ద్వారా పంపిణీ, ఇంటి వద్దనే రేషన్ విక్రయ వసూలు, తదితర అంశాలు ఉంటాయని తెలిపారు. కావున డీలర్లు అందరూ గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. తదుపరి రేషన్ షాప్ డీలర్లు వారి సమస్యలను వివరించగా, విచారణ చేపట్టి న్యాయం చేస్తామన్నారు. ప్రభుత్వం రేషన్ డీలర్లకు అండగా ఉంటుందని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నటరాజ్, సిఎస్‌డిటి సురేంద్ర, రేషన్ డీలర్లు, ఏండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

విద్య పోటీలలో కూడా పాల్గొనాలి

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థులు చదువుతోపాటు పలు విద్యలకు సంబంధించిన పోటీలలో పాల్గొనాలని ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి అన్నారు. సోమవారం "కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.బి.గోపాల్ నాయక్ అధ్వర్యంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన సంఘసేవకురాలు డా.మారు గారి సేవలకు గుర్తుగా రక్తదానం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, నేత్రదానం, డా.మారు సేవలు, వృద్ధుల ఆరోగ్యం సంరక్షణ అనే అంశంల పైవ్యాసరచన పోటీ నిర్వహించారు. అందులో పాల్గొన్న విద్యార్థులకులకు సంఘసేవకులు, కేత లోకేష్ విద్యార్థులకు బహుమతులను అందిచారని ప్రిన్సిపాల్ తెలిపారు. మొదటి బహుమతి ఎస్.షమీమ్, ఎస్.జి. ఆసిఫ్, బి.ఎ. మొదటి సంవత్సరం, ఎ.నవ్య శ్రీ, ఎన్.సాయి నిఖిల్, బి.ఎస్.సి.మొదటి సంవత్సరం, లకు ఇండియన్ రెస్ క్రాస్ సొసైటీ ధర్మవరం, వైస్ చైర్మన్ శ్రీ పోల ప్రభాకర్, ఎన్జీఓ కోఆర్డినేటర్ డాక్టర్ సత్య నిర్ధారన్, శ్రీ చౌడేశ్వరి సేవా సమితి ఆర్గనైజర్ బీరే శ్రీరాములు బహుమతి పొందారని తెలిపారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్బిఐ డిపాజిట్ స్కీం సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ధర్మవరం: ఎస్బిఐ హర్గర్ లక్ పతి డిపాజిట్ స్కీమును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ మేనేజర్ సందీప్ తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ మూడు సంవత్సరాల డిపాజిట్ స్కీమ్లో ప్రతినెలా 2500 చొప్పున మూడు సంవత్సరాలు కట్టిన యెడల లక్ష రూపాయలు ఇంట్రెస్ట్‌తో పాటు రావడం జరుగుతుందని తెలిపారు. ఫైవ్ ఇయర్స్ డిపాజిట్ స్కీమ్లో ప్రతినెల రూ.1407 చొప్పున ఐదు సంవత్సరాలు కడితే వడ్డీతో కలిపి లక్ష రూపాయలు వస్తుందని తెలిపారు. ఏడు సంవత్సరాల డిపాజిట్ స్కీములో ప్రతినెల రూ.938 లు కడితే ఒక లక్ష రూపాయలు, అదేవిధంగా 10 సంవత్సరాల డిపాజిట్ స్కీములు ప్రతినెల రూ.591 కడితే ఒక లక్ష రూపాయలు వడ్డీతో పాటు వస్తుందని తెలిపారు. మరిన్ని వివరాలకు కాయగూరల మార్కెట్ వద్ద గల ప్రధాన ఎస్బిఐ శాఖలో సంప్రదించాలన్నారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్ర ప్రజలందరికీ సీఎం చంద్రబాబు నాయుడు క్షమాపణ చెప్పాలని వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు మాసపల్లి సాయికుమార్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన మాట్లా డుతూ.. వైసీపీ వాళ్లకు ప్రభుత్వపరంగా ఏదైనా సహాయం ఉపకారం చేస్తే పాముకు పాలు పోసినట్లేనని, సీఎం మాట్లాడిన మాటలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రజల పట్ల రాగద్వేషాలకు తావు లేకుండా అందరికీ సమానంగా న్యాయం చేస్తానని ప్రమాణం చేసిన చంద్రబాబు ఇప్పుడు వైసీపీ కార్యకర్తలపై ఈ విధంగా ఎందుకు వివక్ష చూపుతున్నారని వారు ప్రశ్నించారు. భారత రాజ్యాంగం పట్ల నిజంగా సీఎం చంద్రబాబు నాయుడు గౌరవం ఉన్నట్లయితే, ప్రజలందరినీ సమానంగా చూసి సంక్షేమ పథకాలు కూడా అమలు చేయాలని కోరారు. గత వైసిపి ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోను ఒక భగవద్గీత, ఖురాన్, బైబిల్ లాగా భావించి అన్ని సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా అర్హత ఉంటే చాలు సంక్షేమ పథకాలు అందించారు. నాలుగో సారి ముఖ్యమంత్రిగా పని చేస్తున్న చంద్రబాబు నాయుడు ఈ విధంగా మాట్లాడడంతో రాష్ట్రపతి సుమోటాగా భావించి విచారణ చేపట్టాలన్నారు.

నేమ్ బోర్డులో విద్యాశాఖ అధికారి పేరు నమోదు

విశాలాంధ్ర ఎఫెక్ట్ ..



విశాలాంధ్ర-కదిరి: అధికారులు మారిన! తీరుమారలేదు... సామాన్యులు చేసుకున్న దౌర్భాగ్యమా అంటూ విశాలాంధ్రలో వచ్చిన వార్తకు ఎంఈఓ చెన్నకృష్ణ స్పందించారు. సమాచార హక్కు చట్టం బోర్డులో డీఈఓ కృష్ణప్ప పేరును పొందుపరిచారు.

పుట్టపర్తి నగర పాలన సంఘము

"ఇ" ప్రొక్యూర్‌మెంట్

టెండరు నోటీసు నెం : 03/2025/..తేది : 03.03.2025

క్రింద తెలిపిన పనులకు అర్హులైన వారి నుంచి టెండర్లు పిలవడమైనది

పనిపేరు	పనుల సంఖ్య	అంచనా మొత్తం
సాధారణ నిధులు	1 నెం	10 లక్షలు

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్ లోడింగ్ ప్రారంభ తేది : 04.03.2025 ఉదయం 10.గం.లకు

ఆన్‌లైన్‌లో షెడ్యూలు డౌన్ లోడింగ్ చివరి తేది : 22.03.2025 సా.5.00 గం.లకు

బిడ్ తెరిచే తేది : 22.03.2025 సా 5.30 గం.లకు

తదుపరి వివరములకు **https : // tender. apeprocurement .gov.in/** ఇ ప్రొక్యూర్‌మెంట్ ప్లేస్‌లో పొందవచ్చును

ఆఫీసు చిరునామా : కమిషనర్, పుట్టపర్తి పురపాలక సంఘము, ఫోన్ నెం : 9515133115

Note : Any Addendum/Corrigendum/Bid Clarification/Time Extension Shall be issued on the Website Only. No Separate process Notification Shall be issued.

కమిషనర్,
పుట్టపర్తి మున్సిపాలిటీ

లేపాక్షి దేవాలయం మహా అద్భుతం..

విశాలాంధ్ర-లేపాక్షి : ఎన్నో ఆశ్చర్యలకు ఎన్నో అద్భుతాలకు లేపాక్షి దేవాలయం నిలయంగా మారిందని ఆంధ్రప్రదేశ్‌లో ఇంత గొప్ప దేవాలయం ఉండడం అందరికీ గర్వకారణం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సూర్య నారాయణ ఆనందం వ్యక్తం చేశారు. లేపాక్షి వీరభద్రాలయాన్ని సందర్శించిన సోమవారం మధ్యాహ్నం ఆయన సందర్శించారు ఈ సందర్భంగా ఆలయంలోని దుర్గాదేవి వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయనకు ఆలయ కమిటీ చైర్మన్ కరణం రమా నందన్ కార్యనిర్వహణ అధికారి నరసింహా మూర్తి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు భాస్కర్ సభ్యులు శివరాజ్, ప్రహ్లాద్‌రెడ్డి, లేపాక్షి బిల్ కలెక్టర్ వెంకటేష్ రమేష్ బాబు పాల్గొన్నారు..

తహసీల్దార్ కార్యాలయం ఆర్డీఓ తనిఖీ

విశాలాంధ్ర-బుక్కపట్నం: స్థానిక తహసిల్దార్ కార్యాలయాన్ని సోమవారం ఆర్డీఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రెవెన్యూ అధికారులు ప్రజల నుంచి వచ్చిన సమస్యలకు తగిన పరిష్కారం చూపాలని తెలిపారు. మండల పరిధిలో ఎక్కువగా దారి సమస్యలు, ఇంటి స్థలాలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా విఆర్వోలు పనితీరును మెరుగుపరుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ నరసింహులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారిగా జి.విశ్వనాథం

విశాలాంధ్ర-గుడిబండ: మండల విద్యుత్ ఏఈగా జి. విశ్వనాథం నియమితుల య్యారు. కదిరి నియోజకవర్గంలోని గాండ్లపెంట మండలం నుండి బదిలీ వచ్చారు. ఇంతకు ముందు ఏఈగా విధులు నిర్వహిస్తున్న విశ్వనాథ్ మడకశిర మండలానికి బదిలీపై వెళ్ళారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవంపై ర్యాలీ

విశాలాంధ్ర-అగళి : అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమన్ని పురస్కరించుకొని సోమవారం స్థానిక అంగన్వాడీ కార్యకర్తలు విద్యార్థులచే ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. బస్టాండ్ వద్ద మానవహారంగా ఏర్పాటై మహిళల ఐక్యత వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని మహిళల అక్షరాస్యత, క్రీడలు, వైద్య, వ్యవసాయ, తదితర అంశాలపై పాఠశాల విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వరదరాజులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సారాను ఐక్యంగా నిర్మూలిద్దాం

విశాలాంధ్ర-పెనుకొండ : పెనుకొండ ఆర్డీవో ఆనందకుమార్ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నవోదయం 2.0 గురించి కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించారు. ఆర్డీవో ఆనంద కుమార్ మాట్లాడుతూ కర్ణాటక నుంచి సారా ఆంధ్రాలోకి రావడానికి పూర్తిగా అరికట్టాలని అధికారులకు సూచించారు, ప్రజలకు సారా వల్ల కలిగే దుష్ప్రభావాలను గురించి తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ సృజన్ బాబు, మడకశిర ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ ప్రసాద్‌రావు, ఎస్సైలు రాజశేఖర్, శంకర్, రాముడు, పెనుకొండ, సోమందేపల్లి, రొద్దం, గుడిబండ మండలానికి సంబంధించిన తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎక్సైజ్ పోలీసులు, వీఆర్వో వీఆర్ఏలు స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

యాదవ వీధి మసీదు కమిటీ ఏర్పాటు

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని యాదవ వీధిలో గల నూతనంగా నిర్మించబడిన మస్జిద్-ఏ-కాశీం మసీదుకు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. కమిటీలో ముత్వాలిగా అగ్రహారం ఫక్రుద్దీన్, కార్యదర్శిగా మహబూబ్ బాషా, సహకార దర్శిగా ఫక్రుద్దీన్, సభ్యులుగా ముజీబ్, మహమ్మద్ జాఫర్, ఇర్షాద్, సిద్దిక్, మైనుద్దీన్, ఖాదర్బాషా, ఇర్ఫాన్, మేదాపురం జిలాన్, ఫిరోజ్, అమానుల్లా, బ్యాటరీ జమీర్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ మసీదు అభివృద్ధికి తమ సహాయ సహకారాలతో అభివృద్ధి చేస్తామని తెలిపారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, మంగళవారం 04, మార్చి 2025

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం

విశాలాంధ్ర-బుక్కపట్నం: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం మండల కేంద్రంలో బాల్య వివాహల నిర్మూలన అవగాహన ర్యాలీ ఐసిడి ఎస్ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్లు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. అమ్మాయిల వయస్సు 21 సంవత్సరాలు నిండిన తర్వాత వివాహం చేయాలని దిష్టి వయసు నిండిన తర్వాత పరిపక్వత చెందుతారని తెలిపారు. బాలవివాహాలు జరిపితే అబ్బాయి తల్లిదండ్రులు, పెద్ద మనుషులు కూడా శిక్షార్హులవుతారని హెచ్చరించారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతుంటే ఐసిడిఎస్ అధికారులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. అనంతరం స్థానిక తేరు కూడల నందు మానవ హారంగా ఏర్పడి బాల్య వివాహాలు నిర్మూలిద్దమంటూ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కౌన్సిలర్ సాయి, తెలుగు మహిళా అధ్యక్షురాలు లావణ్య గౌడ్, అంగన్వాడి మండల అధ్యక్షులు నాగమణి, అంగన్వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చిలమత్తూరు: చిలమత్తూరు మండలం లో సీడీపీఓ శాంతి ఆదేశాల మేరకు అంగనవాడి సూపర్వైజర్లు ఆధ్వర్యంలో సోమవారం వెలుగు కార్యాలయంలో బాల్య వివాహేల నిర్మూలనకు సమిష్ఠ కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 8 వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవము ను పురస్కరించుకుని మహిళా దినోత్సవ వారోత్సవాలు లో భాగంగా ఈ రోజు ప్రతిజ్ఞ సంతకాల సేకరణ ప్లాంటేషన్ కార్యక్రమాలను నిర్వహించాము.. ఈ సంవత్సర అంశము మహిళలు మరియు బాలలందరికీ హక్కులు సమానత్వం సాధికారత, బాల్యవివాహేల నిర్మూలనకు ప్రతిజ్ఞ నిర్వహించాము. బాల్యవివాహేల నిర్మూలనకు అందరూ సమిష్టి గా కృషి చేయాలని బాల్య వివాహ ప్రయత్నాలు జరిపితే అధికారులకు తెలియపరచాలని మన గ్రామాన్ని చిలమత్తూరు మండలాన్ని బాల్య వివాహ రహితంగా తీర్చిదిద్దాలని ప్రతిజ్ఞ జరిపాము ఈ కార్యక్రమం లో మండల సూపర్వైజర్స్ రాధ, లలిత, గంగరత్న, సునీతాబాయి, ఏపీఎం సువర్ణ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

వసతి గృహాల్లో
మౌలిక వసతులు కల్పించండి

విశాలాంధ్ర - శింగనమల : శింగనమల ఎస్సీ హాస్టల్లలో మౌలిక వసతులు కల్పించాలని ఎస్సీ ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండారు కొల్లాయప్ప సోమవారం సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి కి వినతి పత్రం అందజేశారు. దళిత సంఘాల ఆధ్వర్యంలో అమరావతి సచివాలయంలో సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని కలిసి వినతపత్రం అందించారు. శింగనమల నియోజకవర్గంలోని బాల బాలికల సాంఘిక సంక్షేమ హాస్టల్లలో మౌలిక వసతులు కల్పించాలని ఖాళీగా ఉన్న వార్డెన్ మరియు నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని, సాంఘిక సంక్షేమ శాఖ సంబంధించిన భవనాలను కాపాడాలని, నూతన భవనలను ఏర్పాటు చేసి ఉన్నతవిద్య చదుపుకునేందుకు ఎస్సీ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ డా, చెన్నోళ్ల తిరుపాలు, జిల్లా అధ్యక్షులు లింగమయ్య తదితరులు పాల్గొన్నారు.

నూతన హోటల్‌నుప్రారంభించిన
టీడీపీ మండల కన్వీనర్ రుద్రమ నాయుడు

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని కుంటలో హెూటల్ యజమాని షేక్షావలి(లల్లు) ప్రత్యేక ఆహ్వానం మేరకు సోమవారం నూతన హోటల్ ను టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు చేతులమీదుగా రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. అనంతరం షేక్షావలి రుద్రమ నాయుడును పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో ఆప్షన్ సభ్యులు హల్దీ సులేమాన్ తెలుగు యువత నాయకుడు కోదూరు నిలకంఠారెడ్డి , జెసి అభిమాని సెల్ పాయింట్ చాంద్ బాషా ,రహంతుల్లా, శ్రీనివాసులు, మల్లి, మహ్మద్, నబి రసూల్ కోటవీధి షేక్షా, ఫైబర్ చందు, వాల్మీకి పాండు,తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డులో..
ముళ్ళ కంప తొలగింపు

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలో శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరుణాల సందర్భంగా రాతిదూలం లాగు పోటీలకు ఇబ్బంది లేకుండా వేములపాడు రోడ్డుకు ఇరువైపులా ముల్లకంపాలను మార్కెట్ యార్డ్‌లో, ముళ్ళకంపలను తొలగించే పనులను సోమవారం టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య, తెలుగు యువత నాయకులు తాంద్ర విక్రమ్ రూపునేని చంద్రశేఖర్ రెడ్డి పర్యవేక్షించారు.

వేలం పాట విక్రయ దారునిగా హరినాథ్ రెడ్డి

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం ఆవరణంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దల ఆధ్వర్యంలో సోమవారం టెంకాయల వేలంపాట నిర్వహించారు.యాడికి మండల కేంద్రంలో వెలసిన శ్రీ శివలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో ఈనెల 7 నుండి 17వ తేదీ వరకు టెంకాయలు అమ్ముటకు వేలంపాటలో హక్కు దారునిగా పప్పూరు మండలం గార్లదిన్నె గ్రామానికి చెందిన హరినాథ్ రెడ్డి 2,40,116 రూపాయలకు దక్కించుకున్నారు. కాగా ఈవేలంపాటలో 9 మంది పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేలు రంగయ్య ,టిడిపి మండల కన్వీనర్ గొర్తి రుద్రమనాయుడు, బంగారు బాలా, తిరం పురం నీలకంత, కల్లమడి రామ్మూర్తి, ఈవో దుర్గాప్రసాద్, తాంద్ర విక్రం, కోడూరు నీలకంఠ రెడ్డి, రాజశేఖర్ , భద్రావతి రాజశేఖర్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్సై రమణయ్య తన సిబ్బందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

పదవి ఇచ్చినందుకు మెట్టుకు కృతజ్ఞతలు

విశాలాంధ్ర - డీ హిరేహాల్ : మండలంలోని వసగుడ్డ గ్రామం నందు హనుమంత రెడ్డికి వైసీపీ పార్టీ తరపునుండి యూత్ వింగ్ అధ్యక్షునిగా నియమించినందుకు అనంత వెంకట్రాం రెడ్డికి రాయదుర్గం సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డికి వైసిపి మండల కన్వీనర్ రవీంద్రనాథ్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సైబర్ క్రైమ్‌పై అంగన్‌వాడిలకు అవగాహన

విశాలాంధ్ర-గుడిబండ: ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సిడిపిఓ శాంత లక్ష్మి, సైబర్ క్రైమ్ పై మండలంలోని అంగనవాడి కార్యకర్తలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఎంపీపీ పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొనరావు బంగారు లింగప్ప, మదనకుంట గ్రామానికి చెందిన బీటెక్ విద్యార్థి తరుణ్ సైబర్ క్రైమ్ వల్ల కలిగే అనర్థాల గురించి వివరించి కిషోరి బాలికలకు అంగనవాడి కార్యకర్తలతో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కమలమ్మ అంగనవాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సుంకాలు వసూలు చేసే కాంట్రాక్టర్లు
మున్సిపాలిటీ గెజిట్ ప్రకారం వసూలు చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం: తోపుడు బండమీద వ్యాపారాలు చేసే చిరు వ్యాపారస్తుల వద్ద, అదేవిధంగా రైతుల వద్ద సుఖాలు వసూలు చేసే కాంట్రాక్టర్లు మున్సిపాలిటీ ఎజక్ట్ ప్రకారం వసూలు చేయకుండా అధికంగా వసూలు చేస్తున్నారని, అటువంటి వారిపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిఐటియు మండల కన్వీనర్ జే వి. రమణ, కో కన్వీనర్లు ఆదినారాయణ, అయూబ్ కాన్ మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్ కు వినతి పత్రాను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం మున్సిపల్ పరిధిలో తోపుడు బండ్లకు ,గంప వ్యాపారస్తులకు, ఆటోల మీద చేసే వ్యాపారస్తులకు, ప్రతిరోజు సంత మార్కెట్ కు కూరగాయలు తెచ్చే రైతులకు, ఇతరాత్ర స్ట్రీట్ వెండర్స్ కు సుంకాల కాంట్రాక్టర్లు మున్సిపల్ గెజిట్ ప్రకారం సుంకాలు వసూలు చేయకుండా వారి ఇష్టానురాజ్యంగా సుంకాలు వసూలు చేస్తూ, రైతులకు. పట్టణంలోని చిరువ్యాపారస్తులకు అధిక సుంఖాలతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు మండిపడ్డారు. రోజు వారినుంచి అధికంగా సుంకాలు వసూలు చేయడమేకాకుండా. సోమవారం జరిగే వారాంతపు సంతదినం అయితే కూరగాయలు అమ్మే వారి దగ్గర 50 రూపాయల దగ్గర నుంచి దాదాపు 300 రూపాయల వరకు అందినంతలో దండుకుంటున్నారని తెలిపారు. ముఖ్యమైన పండుగలకు, పట్టణంలో జరుగు ఉత్సవాలకు చిరువ్యాపారస్తుల దగ్గరనుండి అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారని, గతంలో అనేక పర్యాయాలు మున్సిపాలిటీ చట్టంలోని గెజిట్ ప్రకారం వసూలు చేయాలని విజ్ఞప్తి చేశామని అయినప్పటికీ, మున్సిపల్ అధికారులు వారిపై ఎటువంటి చర్యలు చేపట్ట లేకపోవడం దారుణం అని తెలిపారు.భవిష్యత్తులో చిరు వ్యాపారస్తులు, రైతులు, ఇతర చిన్న వ్యాపారస్తులతో అధిక సుంఖాలు వసూలు చేస్తే సిఐటియు తోపుడుబండ్ల కార్మిక సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

మహిళల రక్షణ చట్టలపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-రొళ్ల : మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం 9వ తరగతి విద్యార్థులకు పోలీసు శాఖ వారి ఆధ్వర్యంలో స్థానిక ఎస్సై వీరాంజనేయులు,హెడ్ కానిస్టేబుల్ రామలింగయ్య ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావుతో కలిసి విద్యార్థులకు ప్రస్తుత సమాజంలో మహిళలు రక్షణ చట్టాల పట్ల వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుత సమాజంలో విద్యార్థులు బాల్య దశ నుంచి మహిళల రక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని సమాజంలో మహిళల పట్ల జరుగుతున్న దాడులు,హింసలు అత్యాచారాలు అవమానాలను ఎలా అరికట్టాలని ఈ విషయాలను విద్యార్థులు తెలుసుకోవడం ఎంతైనా అవసరమని తెలిపారు.ఈ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినియాలకు బహుమతులు అందజేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ దిలీప్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలి

సీపీఐ నాయకుల డిమాండ్

విశాలాంధ్ర-నార్పల :- మండల పరిధిలోని చామలూరు గ్రామంలో సీపీఐ ఆధ్వర్యంలో పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని సోమవారం పంచాయతీ కార్యదర్శి మాధవీలతకు సీపీఐ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి గంగాధర్ మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చినప్పటికి అధికారంలోకి వచ్చి పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. పేదలు అద్దె ఇళ్లల్లో కాకుండా సొంత ఇళ్లలో వుండే పరిస్థితి కల్పిస్తే ప్రతీ పేద కుటుంబానికి నెలకు ఐదు నుంచి 6 వేల రూపాయలు వరకు ఆర్థిక భారం తగ్గుతుందన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సార్వత్రిక ఎన్నికల సందర్భంగా పేదలందరికీ గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు వంతున ఇళ్ల స్థలాలు ఇస్తామని,అదే విధంగా రూ.5లక్షలతో ఇళ్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి తొమ్మిది మాసాలు దాటినా ఇంతవరకు ఏ హామీ నెరవేర్చ లేదన్నారు.రాష్ట్రంలో అనేకమంది ఇల్లు లేని పేద ప్రజలు ఉన్నారని పేద ప్రజల తరపున సిపిఐ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలు అమలు చెయ్యలేదని, సహాయ కార్యదర్శి చాపల రామాంజి, పార్టీ సీనియర్ నాయకుడు సుధాకర్, సూరి,అల్తాఫ్ ఉమాపతి, వెంకటేష్ పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికులందరికీ సమాన వేతనం ఇవ్వాలి..

విశాలాంధ్ర బ్యూరో, అనంతపురం : మున్సిపల్ పరిధిలో పనిచేస్తున్న కార్మికులందరికి సమాన వేతనాలు ఇవ్వాలని సోమవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలో ధర్నా చేపట్టారు. ధర్నాను ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి జె.రాజారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ ఏ శాఖ చేయనటువంటి పనులను మున్సిపల్ ఉద్యోగస్తులు క్రమం తప్పకుండా నిజాయితీగా పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం వేతనాలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. ప్రతిపక్షస్థానం లో ఉన్నప్పుడు తాము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరిస్తామని ప్రగల్భాలు పలికిన నేటి తొమ్మిది నెలలు కావస్తున్నప్పటికి పరిష్కార దిశగా పయనించలేదని రాజారెడ్డి విమర్శించారు. అసెంబ్లీ సమావేశాల్లో ఎక్కడ కూడా కార్మికుల గురించి మాట్లాడిన ప్రస్తుత బడ్జెట్‌లో నిధులు కేటాయిం చకపోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము. తక్షణమే సమ్మెలో ఇచ్చిన గెజిట్ డిమాండ్లు అమలు చేయాలని కోరారు. అధికారం లోకి వచ్చిన వెంటనే రాష్ట్రంలో సమస్యలు లేకుండా చేస్తామన్న డిప్యూటీ సీఎం పదవి చేపట్టి కొన్ని నెలలు గడుస్తున్న కేవలం దేవా లయాలకు బిజెపి పెద్దలకు భజన చేయడమే సరిపోయిందన్నారు. నారా లోకేష్ రెడ్‌బుక్ అమలులో బిజీగా ఉన్నారే తప్పా పనిచేసేం దుకు పనిముట్లు ఇవ్వకపోతే ఏ విధంగా పనిచేస్తారని లోకేష్‌ను ప్రశ్నించారు. కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ రాజేష్ గౌడ్, ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి వి కృష్ణుడు, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జి.చిరంజీవి, డిప్యూటీ జనరల్ సెక్రెటరీ నరసయ్య, కోశాధికారి వేణుగోపాల్, జిల్లా సమితి సభ్యులు తిరుమలయ్య నాయుడు ప్రసాద్,ఎర్రప్ప, హుసేన్, చిన్నా, రామాంజనేయులు మున్సిపల్ యూని యన్ నాయకులు శివ, కుల్లారెడ్డి, లక్ష్మీనారాయణ, శంకర, తిమ్మప్ప సాయి మళ్లీ, కాంతమ్మ, వరలక్ష్మి కాంతమ్మ పాల్గొన్నారు.

కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ మహాజన సభ సమావేశం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల దీని ధర్మవరం కో-ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లో మార్చి 21వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు మహాసభ సమావేశమును నిర్వహిస్తున్నట్లు పర్సనల్ ఇంచార్జ్-ఆర్. కృష్ణా నాయక్, కార్యదర్శి సుధీర్ నాథ్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాజన సమావేశంలో సభ్యులందరూ కూడా సకాలంలో హాజరై కార్యక్రమమును విజయవంతం చేయాలని 2025-26వ సంవత్సరమునకు బడ్జెట్ ఆమోదించుట గూర్చి, బైలా నందు బ్యాంకు వ్యవహారిక విస్తీర్ణమును గూర్చి, బైలా నెంబర్ 8 వాటాలు సవరించు విషయం గూర్చి, మరిన్ని విషయాలను బ్యాంకు ఆఫీషియల్ పర్సన్ ఇంచార్జ్ అనుమతితో చర్చించబడునని తెలిపారు.

గుండెపోటుతో వైసీపీ నాయకుడి మృతి

విశాలాంధ్ర - యాడికి : మండల పరిధిలోని రాయలచెరువు గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాకర్ల రామాంజనేయులు సోమవారం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి వెన్నపూస వెంకటరామిరెడ్డి, రాయల చెరువు వైసిపి సమన్వయకర్త తలారి నాగేష్, డాక్టర్ తలారి శివయ్య, రషీద్ మధు ఉపేంద్ర గౌడ్ ఆదినారాయణ రెడ్డి మృతుడు రామాంజనేయులు నివాస గృహానికి వెళ్లి మృతదేహం పై పూలమాలవేసి తమ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ధైర్యంగా ఉండాలని కుటుంబాన్ని పరామర్శించారు.

స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర - ఉరవకొండ : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా తడి చెత్త పొడి చెత్త పై గ్రామాల్లో అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం ఉరవకొండ మండలం నేరిమెట్ల, నింబగల్లు గ్రామంలో ఈవో ఆర్డి దామోదర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ మంజునాథ్ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తో పాటు తడి చెత్త పొడి చెత్తను ఏలా వేరు చేయాలి, పరిసరాలు పరిశుభ్రత వ్యక్తిగత మరుగుదొడ్ల పై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వశికేరి మహేష్, సచివాలయ సిబ్బంది మల్లికార్జున, కృష్ణ సాయి, కోఆర్డినేటర్ ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - నార్పల : మండల కేంద్రంలోని పరీక్షా కేంద్రాల్లో సోమవారం ఇంటర్మీడియట్ సెకండ్ ఇయర్ పరీక్షలు పకడ్బందీగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ ఇంటర్ కళాశాలలో కళాశాలలో ఉదయం 9 గంటలకు పరీక్షలు ప్రారంభమయ్యాయి. ద్వితీయ తెలుగు పరీక్ష కు 190 మంది విద్యార్థులు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎస్ఐ సాగర్ ఆధ్వర్యంలో 144 సెక్షన్ అమలు చేశారు.పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు విద్యార్థులను చెక్ చేసి లోపలికి అనుమతించారు.

అత్యవసర సమయంలో రక్తదానానికి ముందుకు రండి

విశాలాంధ్ర-నార్పల :- రక్తదానం శిబిరంలో పాల్గొని అత్యవసర సమయంలో ప్రాణాలను కాపాడాలని టీడీపీ జిల్లా నాయకులు అలం నారసా నాయుడు పేర్కొన్నారు. సోమవారం అలం నారసానాయుడు మాట్లాడుతూ ప్రతి ఏడాది పుట్టిన రోజు సందర్భంగా సేవాభావంతో పనిచేసేం దుకు ఇదో మంచి వేదికన్నారు. స్ఫూర్తి కార్యక్రమం ద్వారా రక్తదానం చేసేందుకు నార్పల మండలంలోని యూనిన్ బ్యాంక్ పక్కన టీడీపీ ఆఫీసు దగ్గరకు బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలన్నారు. జిల్లాలో రక్త నిల్వలు చాలా తక్కువగా ఉన్నాయని, తలసీమియా బాధితు లకు రక్తం దొరకడం కష్టంగా మారిందని , ప్రతి రోజూ 50 యూనిట్ల రక్తం అవసరం 30 యూనిట్ల వరకు మాత్రమే సరఫరా అవుతుందని యువకులు స్వచ్ఛందంగా రక్త దానం చేసి నిండు ప్రాణాలను కాపాడాలని కోరారు.

వైసీపీ వాణిజ్య విభాగ అధ్యక్షునిగా నాగలాపురం ఆనంద్

విశాలాంధ్ర, డీహిరేహాల్ : మండలంలోని నాగలా పురం గ్రామానికి చెందిన కురుబ అనంద డీ.హిరేహాల్ మండల వైసీపీ వాణిజ్య విభాగ అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. కష్టపడి పార్టీ కోసం పగలు రాత్రి పనిచేసి ఉన్నతమైన వైసీపీ లీడర్‌గా కొనసాగుతున్నారు తనపై నమ్మకంతో అధిష్టానం ఈ పదవిని పట్టంబెట్టిందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు అనంతపురం అనంత వెంకటరామిరెడ్డికి, రాయదుర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డికి మండల కన్వీనర్ రవీంద్రారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.